

చీమకుర్తిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నాయకులు



ఒంగోలులోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎంపీ మాగుంట, జంకె, మేయర్, ఒడా చైర్‌పర్సన్, నాయకులు



ఒంగోలు మాతా-శిశు వైద్యశాలలో బాలింతలకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీ మాగుంట, జంకె, మేయర్ గంగాడ, మీనాకుమారి, నాయకులు

మహానివాళి

- అట్టహాసంగా మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ జయంతి వేడుకలు
- ఒంగోలు, సంతనూతలపాడు నియోజకవర్గాల్లో విగ్రహాలకు నివాళులు
- కేక్ కటింగ్‌లతో పాటు భారీగా సేవా కార్యక్రమాలు
- వాడవాడలా మార్మోగిన వైఎస్సార్ నామస్మరణ

ఒంగోలు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను శనివారం అట్టహాసంగా నిర్వహించారు. ఒంగోలు నియోజకవర్గంలోని ఒంగోలు నగరంతో పాటు మండలంలోని గ్రామాల్లో, కొత్తపట్నం మండలంలో, సంతనూతలపాడు నియోజకవర్గంలో వాడవాడలా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలతో నివాళులర్పించారు. కేకులు కట్ చేసి పంచిపెట్టారు. భారీగా సేవా కార్యక్రమాలు నిర్వహించి దాతృత్వాన్ని చాటుకున్నారు. జోహార్ వైఎస్సార్ అనే నినాదాలు మార్మోగాయి.

వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో...

ఒంగోలులోని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ నగర కన్వీనర్ కఠారి శంకర్ నేతృత్వంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి, పలువురు ప్రముఖులు పాల్గొని భారీ కేక్ కట్ చేశారు. వైఎస్సార్ అమర్‌రహే అంటూ నినాదాలు చేశారు. కార్యాలయంలోని వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి, పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్ వాకా బసివిరెడ్డి నేతృత్వంలో పది మంది రైతులను సత్కరించారు. తండ్రి వైఎస్సార్ బాటలో నడుస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు.



33వ డివిజన్‌లో కేక్ కట్‌చేస్తున్న ఎంపీ మాగుంట, జంకె వెంకటరెడ్డి, మేయర్



లాయర్‌పేట వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేస్తున్న ఎంపీ మాగుంట, జంకె, మేయర్



నాగులుప్పలపాడులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎంపీపీ అంజమ్మ కృష్ణారెడ్డి



మట్టిగుంటలో నివాళులర్పిస్తున్న జెడ్పీటీసీ యాదల రత్నభారతి, అశోక్‌బాబు దంపతులు



కొత్తపట్నంలో కేక్ కట్ చేస్తున్న ముట్టే కోటేశ్వరరావు, బాబు

33వ డివిజన్‌లో...

ఒంగోలు 33వ డివిజన్ గాంధీనగర్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద స్థానిక కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంత భాస్కరరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు పందీటి కాశీరావు నేతృత్వంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.

మాతాశిశు వైద్యశాలలో...

వైఎస్సార్ సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు తమ్మినేని మాధవి ఆధ్వర్యంలో ఒంగోలు మాతాశిశు వైద్యశాలలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో ఎంపీ మాగుంట, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, నగర కన్వీనర్ కఠారి శంకర్ తదితరులు పాల్గొని పండ్లు పంపిణీ చేశారు.

చర్చి సెంటర్‌లో...

ఒంగోలు చర్చిసెంటర్‌లో ఆర్.నితిన్‌రెడ్డి, పి.శ్రీహరిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ భారీ కాంస్య విగ్రహానికి ఎంపీ మాగుంట, పార్టీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి అభిమానాన్ని చాటుకున్నారు. పార్టీ బీసీ సెల్ జిల్లా, నగర అధ్యక్షులు గోలి తిరుపతిరావు, సుతారం శ్రీనివాసులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఎంపీ మాగుంట ప్రారంభించారు.

45వ డివిజన్‌లో...

స్థానిక 45వ డివిజన్‌లో కార్పొరేటర్ వెన్నపూస కుమారి వెంకటేశ్వరరెడ్డి నేతృత్వంలో నిర్వహించిన వైఎస్సార్ జయంతి కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు పల్నాటి రవీందర్‌రెడ్డి, నాయకులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళి అర్పించారు.



45వ డివిజన్‌లో కార్పొరేటర్ వెన్నపూస కుమారివెంకటేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్



ఉమామనోవికాస కేంద్రంలో కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో అన్నదానం

44వ డివిజన్‌లో...

ఒంగోలు 44వ డివిజన్‌లో కార్పొరేటర్ గోపిరెడ్డి గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఉమామనో వికాస కేంద్రంలో అన్నదానంతో పాటు మెడికల్ క్యాంపు నిర్వహించారు.

3వ డివిజన్‌లో...

ఒంగోలు 3వ డివిజన్‌లో కార్పొరేటర్ గండు ధనలక్ష్మి మధు నేతృత్వంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నాయకులు నివాళులర్పించారు.

4వ డివిజన్‌లో...

స్థానిక గోరంట్ల కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న వైఎస్సార్ విగ్రహానికి ముస్లింలు పెద్ద ఎత్తున నివాళి అర్పించారు. డివిజన్ కార్పొరేటర్ నూర్జహాన్ జాకీర్ నేతృత్వంలో నిర్వహించగా, కఠారి శంకర్, గోలి తిరుపతిరావు, సయ్యద్ జలీల్, తదితరులు పాల్గొని భారీ కేక్ కట్ చేశారు.

50వ డివిజన్‌లో...

స్థానిక 50వ డివిజన్‌లోని వెంకటేశ్వరకాలనీలో మానసిక వికలాంగుల ఆశ్రమంలో కార్పొరేటర్ అంబటి ప్రసాదరావు, జగనన్న ఫౌండేషన్ చైర్మన్ వారా వీర్రాజు, మోటా శ్రీనివాస్ నేతృత్వంలో అన్నదానం చేశారు. భారీ కేక్ కట్ చేశారు.

18వ డివిజన్‌లో...

వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని 18వ డివిజన్ వెంగముక్కలపాలెంలో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను టెంకాయ కొట్టి మేయర్ గంగాడ సుజాత ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ డివిజన్ అధ్యక్షుడు తిరుమలరెడ్డి, నాయకులు అంజిరెడ్డి, కురుగుంట్ల ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌కు శిద్దా నివాళి...

వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు శిద్దా రాఘవరావు స్థానిక తన కార్యాలయంలో నివాళి అర్పించారు. వైఎస్సార్ అపరభగీరథుడు అని కొనియాడారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి జనరంజక పాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథకంలోకి తీసుకెళ్తూ తండ్రి ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు.

వెంకట రమణ నర్సింగ్ హోంలో...

స్థానిక వెంకట రమణ నర్సింగ్ హోంలో వైఎస్సార్ సీపీ వైద్య విభాగం రీజినల్ కో ఆర్డినేటర్ డాక్టర్ చిడితోటి జీవన్ ఆధ్వర్యంలో పలువురు వైద్యులు వైఎస్సార్‌కు ఘనంగా నివాళులర్పించారు. డాక్టర్ జీవన్ చాంబర్‌లో కేక్ కట్ చేశారు.

ఒంగోలు మండలంలోని గ్రామాల్లో...

ఒంగోలు రూరల్: మండలంలోని అన్ని గ్రామాల్లో వైఎస్సార్ జయంతి వేడుకలు నిర్వహించారు. కరవది రైల్వేస్టేషన్ వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎంపీటీసీ మన్నె శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ డి.కోటేశ్వరరావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ నాయకులు లక్ష్మారెడ్డి, ప్రసన్నకుమార్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మేడికొండ కోటేశ్వరరావు, దార్ల బాబూరావు, మిడసల కృష్ణ, కుమార్, మన్నె నరేష్, సుబ్బారెడ్డి, మోహన్‌రావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించారు. ముక్తినూతలపాడులో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ రాయపాటి అంకయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. గ్రామ కూడలిలో కేక్ కట్ చేశారు. చింతాయగారిపాలెంలో సర్పంచ్ నాయుడు శ్రీరాములు వైఎస్సార్ చిత్రపటానికి నివాళులర్పించి కేక్ కట్ చేశారు. సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో నివాళులర్పించిన జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ...

చీమకుర్తి: చీమకుర్తిలో జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించారు. బూచేపల్లి కల్యాణ మండపం వద్ద గల వైఎస్సార్, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి సుబ్బారెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పోలీస్‌స్టేషన్, ఎస్‌ఎస్సీ కాలనీ వద్ద ఉన్న విగ్రహాలకు పూలమాలలు వేసి వైఎస్సార్ సేవలను గుర్తు చేసుకున్నారు. ఎస్‌ఎస్సీ కాలనీలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. వైఎస్సార్ అడుగుజాడల్లోనే ఆయన తనయుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నడుస్తూ ప్రజల మన్ననలు అందుకుంటున్నారని బూచేపల్లి వెంకాయమ్మ కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ బాపతు వెంకటరెడ్డి, కౌన్సిలర్లు, పలు గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నాగులుప్పలపాడు మండలంలో...

నాగులుప్పలపాడు: మండల కేంద్రంలోని కూడలిలో వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పూలమాలలతో నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. మట్టిగుంట గ్రామంలో ఆరోగ్యశ్రీ ప్రత్యేకాధికారి యాదల అశోక్‌బాబు, జెడ్పీటీసీ రత్నభారతి దంపతులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పించి కేక్ కటింగ్ చేశారు. పోతవరంలో వైఎస్సార్ సీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలమలపు కృష్ణారెడ్డి, డాకా అంజిరెడ్డి ఆధ్వర్యంలో, మాచవరం గ్రామంలో ఇనగంటి రమణారెడ్డి, రాపర్లలో డాకా రమణారెడ్డి వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. కండ్లగుంట గ్రామంలో సర్పంచ్ పల్లెర్ల అంజిరెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించి అల్పాహారం అందజేశారు. ఒమ్మెవరం గ్రామంలో గండు వెంకట్రావు, గండు హరిబాబు వైఎస్సార్ విగ్రహాలకు నివాళులర్పించారు. వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పోలవరపు శ్రీమన్నారాయణ, నాయకులు కంచర్ల సుధాకర్, కూనం పూర్ణచంద్రయ్య, పులిచర్ల పరంధామిరెడ్డి, పెనుబోతు రంగారావు, మార్నెళ్ల వెంకట శేషయ్య, కాట్రగడ్డ శ్రీను, పొద పవన్, మున్నంగి వెంకట్రావు, కోయి హనుమయ్య, పేరాల చెన్నకేశవులు, సర్పంచ్‌లు బత్తుల రవీణ, వడ్డిముక్కల శ్రీను, బాలకృష్ణ, అంజిరెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మద్దిపాడు మండలంలో...

మద్దిపాడు: మద్దిపాడు నటరాజ కళా కేంద్రం వద్ద వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ వాకా అరుణ కోటిరెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఎంపీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పంచిపెట్టారు. ముందుగా మండలంలోని నాగన్నపాలెంలో ఎంపీటీసీ పైనం ప్రభాకర్‌తో కలిసి వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మండవ అప్పారావు, ఉపాధ్యక్షుడు పైడిపాటి వెంకట్రావు, నాయకులు మోరబోయిన సంజీవరావు, గుడ్డపాతల రవి, పోతినేని శ్రీనివాసరావు, రాయపాటి రమేష్, జిల్లా సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు బెజవాడ రాము, కో ఆప్షన్ మెంబర్ మూసా, రావూరి వెంకటేశ్వర్లు, సన్నపురెడ్డి రమణమ్మ, జయమ్మ, సింగయ్య, పైనం శ్రీనివాసరావు, శ్రీరామమూర్తి, ప్రసన్నాంజనేయరెడ్డి, కామేశ్వరరావు, సర్పంచ్‌లు బొమ్మల రామాంజనేయులు, శ్రీకాంత్, వెంకట్రావు, పిచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపట్నం మండలంలో...

కొత్తపట్నం: మండలంలోని కొత్తపట్నం, ఈతముక్కల, అల్లూరు, మడనూరు, ఆలూరు, కె.పల్లెపాలెం, గాదెపాలెం, గుండమాల, మోటుమాల, పాదర్తి, గమళ్లపాలెం, వజ్జిరెడ్డిపాలెం, రాజుపాలెం, రంగాయపాలెం, సంకువారిగుంట గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహాలకు వైఎస్సార్ సీపీ నాయకులు పెద్ద ఎత్తున నివాళులర్పించి కేక్‌లు కట్ చేశారు. అల్పాహారం, స్వీట్లు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రారెడ్డి, నాయకులు ముట్టే కోటేశ్వరరావు, నంబూరి సూర్యనారాయణ, తంబి కాంతారావు, ముట్టే కోటేశ్వరరావు, బేల్దారి రాము, కుమార్, మోటుపల్లి బాబు, సింగిరి దుర్గ, తంబి సచిన్, వీరేపల్లి రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ శాంతారావు, తంబి వెంకటేశ్వర్లు, ఏకొల్లు నాగేశ్వరరావు, బేల్దారి నాగరాజు, రామలింగం సుధాకర్‌రెడ్డి, సర్పంచ్ మేడికొండ సునీత, కోడూరి గోపి, కె.కోటిరెడ్డి, షేక్ బాజీ, కె.శ్రీను, పుల్లయ్య, విశ్వనాథపల్లి ఆనందరావు, ఉప్పుటూరి కోటేశ్వరరావు, గోవిందు, సామంతుల వీరారెడ్డి, టి.చక్రవర్తి, బద్దేల ప్రమోద్‌రెడ్డి, తాత నాంచార్లు, రమేష్, ద్వారం మురళి, కసుకుర్తి వెంకట్రావు పాల్గొన్నారు.



ఒంగోలు నిర్మల్‌నగర్ పార్కులో కార్పొరేటర్ సుజాతహనుమారెడ్డి ఆధ్వర్యంలో...



ఒంగోలు ఇస్లాంపేటలో కార్పొరేటర్ నూర్జహాన్‌జాకీర్ ఆధ్వర్యంలో నివాళులు...



3వ డివిజన్‌లో కార్పొరేటర్ ధనలక్ష్మిమధు ఆధ్వర్యంలో కేక్ కట్‌చేస్తున్న నాయకులు



మద్దిపాడులో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ అరుణ, నాయకులు



ముక్తినూతలపాడులో కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్



కరవదిలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎంపీటీసీ, సర్పంచ్, నాయకులు



వెంకటేశ్వరకాలనీలోని ఆశ్రమంలో మానసిక వికలాంగులకు అన్నదానం...



వెంకట రమణ నర్సింగ్ హోంలో కేక్ కట్ చేసి వైద్య సిబ్బందికి తినిపిస్తున్న డాక్టర్ జీవన్

సంక్షిప్తంగా

ఫీవర్ సర్వే పక్కాగా నిర్వహించాలి

ఒంగోలు అర్బన్: ఈ నెల 10 నుంచి చేపట్టే 50వ ఫీవర్ సర్వేను పక్కాగా నిర్వహించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం కమిషనర్ జూమ్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. స్థానిక డీఎంహెచ్‌ఓ కార్యాలయం నుంచి ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ సురేష్ ఇతర ప్రోగ్రాం అధికారులు పాల్గొన్నారు.

రీ సర్వే చారిత్రాత్మకం

ఒంగోలు రూరల్: భూముల రీ సర్వే చారిత్రాత్మక నిర్ణయమని ఒంగోలు తహసీల్దార్ పి.మురళి అన్నారు. మండలంలోని వలేటివారిపాలెం గ్రామంలో రీ సర్వేని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ మాట్లాడుతూ సర్వేకు గ్రామస్తులంతా సహకరించాలని కోరారు.

మాదక ద్రవ్యాల చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

ఒంగోలు టౌన్: మాదక ద్రవ్యాల చట్టాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా నిందితులకు శిక్షలు పడేలా మరింత సమర్థవంతంగా పనిచేయాలని పోలీసు కళాశాల ప్రిన్సిపాల్ ఏఆర్ దామోదర్ అన్నారు. డ్రగ్ రిలేటెడ్ అఫెన్స్ అండ్ ప్రొసీజర్స్ కోర్స్‌కు సంబంధించి ఒంగోలు పోలీసు కళాశాలలో ఈ నెల 6 నుంచి 8వ తేదీ వరకు మూడు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు హాజరయ్యారు.

ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యం

ఒంగోలు రూరల్: ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యకరమైన పంటలు పండుతాయని ప్రకృతి వ్యవసాయ ప్రతినిధి రాధా శింగమనేని అన్నారు. మండలంలోని దేవరంపాడు, ఉలిచి గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయంపై శనివారం రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మాట్లాడారు.

ద్రావణంతో అధిక దిగుబడులు

మడనూరు (కొత్తపట్నం): ఫిష్ ఎమోనియం యాసిడ్ ద్రావణం వాడటం వలన పంటలు ఆరోగ్యంగా ఉండటమే కాకుండా అధిక దిగుబడులు వచ్చి రైతుకు లాభం చేకూరుతుందని మాస్టర్ ట్రైనర్ నరసింహులు, యూనిట్ ఇన్‌చార్జి పిట్టు వెంకటేశ్వరరెడ్డి అన్నారు. మడనూరు గ్రామంలో రైతు సాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం ఫిష్ ఎమోనియం యాసిడ్ ద్రావణాన్ని తయారు చేసి రైతులకు ఉచితంగా అందించారు.

శ్రీహర్షిణిలో 137 మందికి ఉద్యోగాలు

ఒంగోలు: శ్రీహర్షిణి కాలేజీలో నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో 137 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. 13న హెచ్‌సీఎల్, టెక్ మహీంద్ర, అమెజాన్ కంపెనీలు, 16న యాక్సిస్ బ్యాంకు, టాటా క్యాపిటల్ కంపెనీల ప్రాంగణ ఎంపికలు నిర్వహించనున్నట్లు కాలేజీ చైర్మన్ రవికుమార్ తెలిపారు.

ఫోన్లు వదలాలి.. పుస్తకాలు చదవాలి

ఒంగోలు టౌన్: పిల్లలు ఫోన్లు వదలాలి, పుస్తకాలు చదవాలి అనే నినాదంతో రాష్ట్రంలో మరో గ్రంథాలయ ఉద్యమానికి శ్రీకారం చుట్టినట్లు, అందులో భాగంగానే రాష్ట్ర వ్యాప్త సైకిల్ యాత్ర చేసినట్లు గ్రంథాలయ సంఘం కన్వీనర్ మంచికంటి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ప్రకాశం భవనం ఎదురుగా ఉన్న 'మంచి పుస్తకం' స్టాల్ వద్ద శనివారం ప్లకార్డులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మంచికంటి మాట్లాడుతూ.. జులై 16వ తేదీ విజయవాడలోని సర్వోత్తమ గ్రంథాలయంలో మరో గ్రంథాలయోద్యమ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పిల్లలు పుస్తకాలు చదివితే సమాజంలో సానుకూల పరిస్థితులు ఏర్పడతాయని ప్రముఖ వైద్యులు కొర్రపాటి సుధాకర్ అన్నారు. పూర్వం గ్రంథాలయ ఉద్యమం మొత్తం సమాజాన్ని ప్రభావితం చేసిందని ఓపీడీఆర్ రాష్ట్ర అధ్యక్షుడు చావలి సుధాకర్ చెప్పారు. కార్యక్రమంలో మస్తాన్‌రావు, నార్నే వెంకట సుబ్బయ్య, దాసరి సందరం, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ మాగుంటకు సత్కారం



ఎంపీ మాగుంటను సత్కరిస్తున్న రైతులు

ఒంగోలు: అదనపు పొగాకు ఉత్పత్తిపై పెనాల్టీ రద్దు చేయించినందుకు ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని పొగాకు రైతులు, రైతు సంఘాల ప్రతినిధులు శనివారం సత్కరించారు. స్థానిక రాంనగర్‌లోని మాగుంట కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి, పొగాకు రైతులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో రేణుకమ్మ తల్లికి పూజలు

నాగులుప్పలపాడు: మండలంలోని ఒమ్మెవరం గ్రామంలో వెలసిన రేణుకమ్మ తల్లి, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శనివారం అమ్మవారికి ప్రీతిపాత్రమైన నగలును ప్రత్యేక పూజల అనంతరం అలంకరించారు.

ఎంపీ మాగుంటను కలిసిన శిద్దా



ఎంపీ మాగుంటతో మాజీ మంత్రి శిద్దా

ఒంగోలు: ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డిని శనివారం ఆయన కార్యాలయంలో వైఎస్సార్ సీపీ నాయకుడు, మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కలిశారు. పలు విషయాలపై కొద్దిసేపు ముచ్చటించారు.